


### జాతీయ పంచాయతీ అవార్డులకు

# ప్రతిపాదనలు పంపించండి

### 130 ప్రశ్నలకు సవివరంగా సమధానాలు ఇవ్వాలి

### కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 17(విజయంన్యూస్):** జాతీయ పంచాయతీ అవార్డులకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో అధికారులతో జాతీయ పంచాయతీ అవార్డులకు ప్రతిపాదనల సమర్పణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అవార్డుల ఎంపికకు ప్రాధాన్యత రంగాల్లో ప్రగతిని సూచించాలన్నారు. 130 ప్రశ్నలు ఉన్నట్లు, ఆ ప్రశ్నలకు సంబంధించి ఆయా శాఖల నుండి సమాధానాలు సవివరంగా సమర్పించాలన్నారు. సంక్షేమం, డిఆర్డీవో, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, విద్యుత్, హౌజింగ్, వ్యవసాయం, జిపిడిపి, పౌరసరఫరాలు తదితర శాఖలు పారమీటర్స్ ప్రకారం చేపట్టిన ప్రగతిని విపులంగా తెలుపాలన్నారు. సంబంధిత పారామీటర్స్ లో చేపట్టిన వినూత్న చర్యలు గురించి తెలుపాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకై డ్రై డే కార్యకలాపాలు, ప్రత్యేక వైద్య శిబిరాలు, సూటళ్లు, వసతి గృహాల్లో ఆహార తయారీదార్లకు టైఫాయిడ్ టెస్టులు, టీకాలు, జన్ ధన్ ఖాతాలు, పల్లె ప్రకృతి వనాలు, ఓపెన్ స్థలాలు, అండర్ బ్రిడ్జిల గ్రీనరీ, పాఠశాలల అభివృద్ధి తదితర పనుల విషయమై ప్రతిపాదనలలో పొందుపర్చాలన్నారు. ఈ ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, డిఆర్వో శిరీష, ల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# "గ్రీవెన్స్ డే"లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి

### సమస్యలపై వినతులను సమర్పించిన బాధితులు

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 17(విజయంన్యూస్):** ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మందిరంలో నిర్వహించిన "గ్రీవెన్స్ డే"లో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా, ఖమ్మం అర్బన్ మండలం రామన్నపేటకు చెందిన చౌదపు నరేష్ తాను పీఎంఈజిపి పథకం కింద రూ.5 లక్షల మంజూరుకు దరఖాస్తును 3/2020 లో సమర్పించినట్లు, ఇంకనూ మంజూరు విషయంలో సమాచారం లేదని, మంజూరుకు కోరగా, పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. సింగరేణి మండలం, గ్రామం నుండి వాసిరెడ్డి సంపత్ కుమార్ గ్రామంలోని శ్రీ శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణ పనులు, పూజారుల జీతాలు, ఆర్థిక లావాదేవీలపై విచారణ చేయాలని కోరగా, ఏసీ, ఇండోమెంట్‌నీ

- మిగతా 2లో

### అధునాతన మట్టి పాత్రల తయారీ

# యంత్రాలను పంపిణి చేసిన మంత్రి

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 17 (విజయంన్యూస్):** అధునాతన మట్టి పాత్రల తయారీ యంత్రాలను పంపిణీ చేసిన రాష్ట్ర రవాణా శాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్. కులవృత్తులను ప్రోత్సహించి వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనందించేందుకు ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల

- మిగతా 2లో



### పేదల శ్రేయస్సు కోసమే...

# సంక్షేమ పథకాల అమలు

### కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన మంత్రి పువ్వాడ అజయ్

**ఖమ్మంప్రతినిధి, అక్టోబర్ 17(విజయంన్యూస్):** పేదల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు.

- మిగతా 2లో



### పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ

# ప్రక్రియను పూర్తి చేయండి

### అధికారులకు సూచించిన కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 17(విజయంన్యూస్):** పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఓటర్లకు అసౌకర్యం కలగకుండా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్యలు

- మిగతా 2లో







## "గ్రీవెన్స్ డే"లో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను
# తక్షణమే పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)
విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం ఊటూరు గ్రామ పంచాయితీ నుండి ఏపూరి శ్రీనివాసరావు, తనకు సింగరేణి మండలం కోమట్లగూడెం రెవిన్యూ పరిధిలో సర్వే నెం. 247లో తనకు వారసత్వంగా రావాల్సిన భూమిని



ఇప్పించగలందులకు కోరగా, ధరణి సూపరింటెండెంట్ ను పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. తల్లాడ మండలం బాలపేట గ్రామం నుండి జి. రాధమ్మ తాను వితంతువునని, ఆసరా పెన్షన్ మంజూరుకు కోరగా, డిఆర్డీవో కు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి జగన్నాధపురం నుండి కాశిమళ్ల లక్ష్మయ్య, తనకు దళితబంధు మంజూరుకు కోరగా, ఎస్సి కార్పొరేషన్ ఇడి ని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. వైరా నుండి ఎక్కిరాల సుజాత తాను దివ్యాంగురాలినని, తనకు ఇల్లు లేనందున డబల్ బెడ్ రూం ఇప్పించగలందులకు కోరగా, తహాసీల్దారు చర్యలకై ఆదేశించారు. పెనుబల్లి మండలం గొల్లగూడెం గ్రామం . నుండి ఉల్లిబోయిన వెంకటరమణ తాను వితంతువునని, అంగన్వాడీ ఆయా పోస్టు కు కోరగా, జిల్లా సంక్షేమ అధికారిణిని పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. కొనిజర్ల మండలం దిద్దుపూడి గ్రామం నుండి చేరుకుమళ్ళ లక్ష్మీనర్సమ్మ సర్వే నెం. 3-13లో తనకు గల ఎకరా భూమికి పాస్ బుక్ మంజూరుకు కొరకై, తనిఖీ చేసి తగు చర్యలకై తహసీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం కొకొండాయిగూడెం నుండి బోడ రవికుమార్, గ్రామంలో స్మశాన వాటిక, డబల్ బెడ్ రూంల నిర్మాణానికి, శివాలయం, చెరువు భూముల ఆక్రమణ పై విచారణకు కోరగా, ఆర్డీవోను విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం ఇందిరానగర్ నుండి వైవి. క్రిష్ణయ్య, తనకు ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామంలో సర్వే నెం. 310/3, 30262 లలో గల 3 ఎకరాల భూమి నిషేధిత భూముల జాబితాలో ఉన్నట్లు, అట్టి దానిని తొలగించుటకు కోరగా, తహసీల్దార్‌ను విచారణ చేసి నివేదిక సమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. మదుపల్లి లోని లెదర్ పార్క్ భూములు ఆక్రమణకు గురయ్యాయని లెదర్ పార్క్ సభ్యులు చర్యలకై కోరగా, అదనపు కలెక్టర్, ఆర్డీవోలను తనిఖీ చేసి నివేదిక సుమర్పణకు కలెక్టర్ ఆదేశించారు. రఘునాథ పాలెం మండలం చింతగుర్తి గ్రామం నుండి వాంకుడొతు సుక్యా తనకు మంజూరైన అసైన్డ్ భూమి ఇప్పించగలందులకు కోరగా, తహసీల్దార్ విచారణ చేసి, తగు చర్యలు తీసుకోవాలనికలెక్టర్ ఆదేశించారు. "గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధు సూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ
# ప్రక్రియను పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి)
తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఖమ్మం నియోజకవర్గ పరిధిలో 341, పాలేరులో 280, మధిర లో 265, వైరా లో 243, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 287 మొత్తం 1416 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఆయన అన్నారు. ఓటరు 2 కి.మీ. లకు మించి దూరం వెళ్లకుండా పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో ఒక పోలింగ్ కేంద్రం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. తహసీల్దార్, బిఎల్ఓ, అంగన్వాడీ టీచర్లతో సమావేశమై హేతుబద్దీకరణ పై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రి రివిజన్ కార్యకలాపాలు ఆగస్టు నుండి చేపడుతున్నట్లు ఆయన అన్నారు. నవంబర్ మాసం నుండి రివిజన్ కార్యకలాపాలు చేపట్టాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిఆర్వో శిరీష, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఎస్డీసి, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన మట్టి పాత్రల తయారీ
# యంత్రాలను పంపిణి చేసిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి)
అభివృద్ధి శాఖ ద్వారా మంజూరు అయిన కుమ్మరి, శాలివాహన కుల వృత్తిదారులకు జీవనాధారం అయిన సుట్టి పాత్రల తయారీపై ఆధార పడ్డ కుటుంబాలను మరింత సులువైన పద్ధతి ద్వారా ఉపాధి పొందాలని ఒక్కో యూనిట్ రూ. లక్ష విలువగల ఆధునాతన యంత్రాలను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా కుమ్మరి, శాలివాహన కుల వృత్తిదారులకు జీవనాధారం అయిన మట్టి పాత్రల తయారీపై ఆధార పడ్డ కుటుంబాలను మరింత సులువైన పద్ధతి ద్వారా ఉపాధి పొందాలని వారికి ఆధునాతన యంత్రాలను నేడు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక్కో యూనిట్ రూ. లక్ష రూపాయల తొలి విడతలో భాగంగా 9మందికి యంత్రాలు అందిస్తున్నానుని తద్వారా ఆయా పరికరం ఉత్పత్తి వేగంగా, సులువుగా, ఎక్కువ మోతాదులో తయారుచేసే అవకాశం ఉందన్నారు. కుండలు తలూరు చేయడం చాలా శ్రమ, నైపుణ్యంతో కూడిన పని అని, ఎంతో సహనం కూడా అవసరమన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి, దరిపల్లి శ్రీను, దునుకు నర్సింహారావు, కుదురుపాక నర్సయ్య, దరిపల్లి కిరణ్, తోర్లుకొండ నర్సింహారావు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల శ్రేయస్సు కోసమే... సంక్షేమ పథకాల అమలు





(మొదటి పేజీ తరువాయి)
సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో రూ.64 లక్షల విలువ గల చెక్కులను మంత్రి 64 మంది లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నేటి వరకు 7515 చెక్కులకు గాను రూ.70.21 కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలిసి మంత్రి సహపంక్తి భోజనం చేశారు. పేదల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేదింటి ఆడిబిడ్డల పెళ్లిళ్లుభారం కావొద్దనే మన ముఖ్యమంత్రి వర్యులు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిళ్ల భారం తగ్గిందన్నారు. ఖమ్మం నియోజకవర్గంకే 70 కోట్లు ఇవ్వడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్లు సంక్షేమ పథకాల కోసం ఖర్చు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా మన ముఖ్యమంత్రివర్యులు తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా కేవలం సామాన్యులే కొలమానంగా తీసుకుని అన్ని వర్గాల వారు తమ ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం అప్పులు చేయకుండా ఉండేందుకు కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టి వారి ఇళ్లలో వెలుగులు నింపుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ రైతులకు 24 గంటల పాటు కరెంటు, తాగునీరు, పేద ఆడపడుచుల కాన్పుల కోసం కేసీఆర్ కిట్లు, ఆడపిల్ల జన్మిస్తే రూ. 13 వేలు, మగ పిల్లవాడు జన్మిస్తే రూ. 12 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్పోరేట్ పాఠశాలల్లో చేరి చదువుకోలేని వారికోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి ఉచిత ఆంగ్ల విద్యను అందిస్తుందని అన్నారు. ఆడబిడ్డలు కంటతడి పెట్టకుండా ఎప్పుడూ నవ్వుతూ జీవించేలా ఉండేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు అర్. శ్రీదేవి, డి.అమూర్తమ్మ, పి .రోజలెన్ జి.చంద్రకళ, డి. సరస్వతి, జి.లక్ష్మి, పి. విజయనిర్మల, షోకత్ అల్లి, ఎమ్. ప్రసాద్, ఎమ్. వెంకటేశ్వర్లు, మాక్స్వెల్, వెంకన్న, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

Vijayam TV
జిల్లా స్టాఫర్లు.. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను
వేగవంతమైన మీడియా ..నిజాయితీ కలిగిన మీడియా కావాలని జనం కోరుకుంటున్నారు. అలాంటి ఆలోచనతోనే జనం కోసం.. నిజం కోసం.. ప్రతి వార్త ప్రజల కోసం అనే ట్యాగ్‌లైన్‌తో జనం ముందుకు వచ్చిన మా విజయం తెలుగు టీవి , య్యూట్యూబ్ చానల్ ను ప్రారంభించిన అతి కొద్దిరోజుల్లోనే అత్యతిధిక ప్రజాదరణ పొందింది. అలాంటి దమ్మున మీడియాలో పనిచేసేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్రాల నుంచి జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కావలెను. ఎటువంటి టార్గెట్‌లు లేవు ఆసక్తి కలిగిన వారు మీ రిజమ్‌ను hanumananjaiah@gmail.com పంపించగలరు.

విజయం టివి తెలుగు న్యూస్ చానల్






# కూసుమంచిలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**కూసుమంచి, అక్టోబర్ 17(విజయంన్యూస్):** తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీపార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా చౌడపల్లి, బోటియాతండా, బండమీద తండా, గెగొళ్లపల్లి, సంధ్యా తండా, హత్యా తండా, కేశవాపురం గ్రామాలను సందర్శించారు. చౌడపల్లిలో కందాల రామన్న చనిపోగా వారి కుటుంబాన్ని







పరామర్శించారు. బోటియాతండాలో భూక్యా మాధురి, భూక్యా శ్రీను, బోడా సక్రి, భూక్యా భద్రిలు ఇటీవల చనిపోగా వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయాలను అందజేశారు. బండమీద తండాలో భూక్యా నాగమ్మ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా గైగొళ్లపల్లి, సంధ్యాతండా, హత్యా తండాలో పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయాలను అందజేశారు. కేశవాపురంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు ఇటీవల చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, నేలకొండపల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సెట్రం నాయక్, మాజీ ఎంపీటీసీ కె.ఏ. లింగారెడ్డి, సర్పంచ్ లు శ్యాం సుందర్ రెడ్డి, వెంకన్న, ఉపేందర్, బజ్జూరి వెంకట్ రెడ్డి, కందాల రవి, వీరారెడ్డి, బాపిరెడ్డి, బీష్మాచారి, పుల్లారెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

### ఖమ్మం రూరల్‌లో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పోలేపల్లిలో తొండల రాంబాబు కుమార్తె ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని చిత్రపటానికి పూలు వేసి నివాళ్లర్పించారు. పొల్లెపల్లి ఎంపీటీసీ కె. కళమ్మ కంటి సమస్యతో బాధపడుతుంటే పరామర్శించారు. పల్లెగూడెంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఓ వేడుకకు హాజరైయ్యారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, ఎంపీటీసీ సంధ్యారాణి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, శాబాదు మాధవరెడ్డి, చారి, గుండు శీను, రామస్వామి, ప్రతాపనేని రఘు, ఏనుగు వెంకట్ రెడ్డి , తొండల రవి, తాళ్లపల్లి రవి, యువనేత గోపి, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, దుంపల రవి, షేక్ ఇమామ్, కొడాలి గోవిందరావు, చింతమళ్ల గురుమూర్తి, గుడిపూడి రజనీకాంత్, మంకెన నాగేశ్వరరావు, చావా ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

### ఖమ్మంనగరంలో పర్యటించిన మాజీ ఎంపీ పొంగులేటి

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం ఖమ్మం నగరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా రావిచెట్టు బజార్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెజీఎన్ కీ షాపును పొంగులేటి ప్రారంభించారు. నిర్వాహకులు ఎస్.కె. పాషాను అభినందించారు. అదేవిధంగా కమాన్ బజార్ లోని డీ సీ బీ బ్యాంకు వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని బ్యాంకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, నగర నాయకులు దుంపల రవికుమార్, షేక్ ఇమామ్, చింతమళ్ల గురుమూర్తి, చావా ప్రవీణ్, గుడిపూడి రజనీకాంత్, ఆరీఫ్, జగన్, అర్వపల్లి శివకుమార్, బోడా శ్రావణ్ కుమార్ , ఉమ్మినేని కృష్ణ, కొడాలి గోవిందరావు, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు తదితరులు ఉన్నారు.

# దళితబంధు మంజూరులో యూనిట్లను గ్రౌండింగ్ పూర్తి చేయండి

### అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 17:** దళితబంధు మంజూరులో ఇంకనూ గ్రౌండింగ్ కాని యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో అధికారులతో కలెక్టర్ దళితబంధు కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంజూరు యూనిట్లకు వంద శాతం మొత్తం వారి వారి ఖాతాల్లో జమ చేసినట్లు, లబ్ధిదారులు ఎంపిక చేసిన యూనిట్ల సేకరణకు చర్యలు వేగం చేయాలన్నారు. కార్ యూనిట్ల గ్రౌండింగ్ విషయమై చర్యలు తీసుకోవాలని, యూనిట్లు గ్రౌండింగ్ అయ్యేలా చూడాలన్నారు.



గొర్రెల యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ ఎప్పటికప్పుడు ఆన్లైన్ అప్డేట్ పూర్తి చేయాలన్నారు. గ్రౌండింగ్ అయిన యూనిట్ల నిర్వహణ విషయమై అధికారులు పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు తగు సూచనలు, సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. యూనిట్ల సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. ప్రత్యేక అధికారులు క్రియాశీలకంగా వుండి, గ్రౌండింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జెడ్పి సిఇఓ అప్పారావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ శ్రీనివాసరావు, జిల్లా రవాణాధి కారి కిషన్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, జిల్లా ఉపాధికల్పనాధికారి శ్రీరామ్, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. వేణు మనోహర్, ఇఇ పీఆర్ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మండలంలో పలువురుని పరామర్శించిన బాణోత్ మదన్ లాల్

**వైరా అక్టోబర్ 17 (విజయం న్యూస్):** వైరం మండలం మరియు మున్సిపాలిటీలో సోమవారం వైరా మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ పర్యటించారు. ఈ సందర్భంగా పలువురిని బాణోత్ మదన్ లాల్ పరామర్శించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో మిట్టపల్లి నాగేశ్వరరావును పొడపాటి నాగేశ్వరరావును ,13వ వార్డులో ఎస్కే సోందు ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడో వార్డులో ఇటీవల గుండ పోటుతో మరణించిన వేముల రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే వార్డులో 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరావు జ్వరంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఇంటికెళ్లిన మదన్ లాల్ వనమ విశ్వేశ్వరావు ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైరా మండలం ముసలమడుగు గ్రామంలో నర్వనేని మల్లేశ్వరి దశదిశ కార్యక్రమంలో పాల్గొన్న మదన్ లాల్ మల్లేశ్వరి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాదినేని ప్రసాద్, మేదరమెట్ల శ్రీనివాసరావు, కొత్త వెంకటేశ్వరావు, పాముల వెంకటేశ్వర్లు, వజినేపల్లి చక్రవర్తి,మిట్టపల్లి శివ,మిట్టపల్లి సత్యం బాబు,దోంతేబోయన గోపి, మడుపల్లి క్రిష్ణా,నల్లగొండ నాని, కారుకొండ బోస్, తోటకూర వీరబాబు, మూల దుర్గాప్రసాద్, నల్లమోతు లక్ష్మీనారాయ,ణ వల్లేపు రాము, బత్తుల వెంకటేష్, కొమ్ము సైదులు,ముదిగొండ పుల్లయ్య తదితరులు ఉన్నారు.



విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం అక్షర సమరానికి నాంది
అతితక్కువ కాలంలో సంచలన కథనాలతో
నిఖార్సైన వార్తలతో ఏపార్టీకి, ప్రభుత్వాని కొమ్ముకాయకుడా
ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న
విజయం దిన పత్రికలో పనిచేసేందుకు
మండల, నియోజక వర్గ స్థాయిలో సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల
కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత,
ఓర్పు నేర్పు కలిగి, అవినీతి అక్రమాలకు దూరంగా ఉండాలి.
యాడ్స్ టార్గెట్ లేవు.. యాడ్స్ ఇచ్చేవారికి అత్యధిక కమీషన్.
అసక్తి గల వారు సంప్రదించగలరు.
hanumananjaiah@gmail.com
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం
ఖాళీల వివరాలు :
ఖమ్మం టౌన్, ఖమ్మం రూరల్, ఖమ్మం క్రైమ్,
ఖమ్మం వ్యవసాయం, క్రీడల విభాగం
నేలకొండపల్లి, రఘునాధపాలెం,
కొణిజర్ల, మధిర, చింతకాని,
బోనకల్, ముదిగొండ,
ఎర్రుపాలెం, సత్తుపల్లి, పెనుబల్లి,
వేంసూర్, వైరా, జూలూరుపాడు,
ఆర్సీఇన్‌చార్జ్‌లు: వైరా, పాలేరు, ఖమ్మం, మధిర.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

కేవలం రూ.299/- లకే
పుట్టినరోజు శుభాకాంక్షల యాడ్
మీరు.. మీ స్నేహితులు.. బంధవులు.. చిన్నారులు
పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలనుకుంటున్నారా..
అయితే మీకోరిక తీర్చేందుకు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రచారం చేసేందుకు
విజయం తెలుగు దిన పత్రిక సిద్ధంగా ఉంది.
కేవలం రూ.299 లకే 4X6 సైజులో పుట్టిన రోజు ప్రకటన ప్రచురిస్తాం
ఎందుకు ఆలస్యం.. వివరాలకు సంప్రదించడి
8309315365

# కలకలం రేపిన కుల బహిష్కరణ..కొట్టిపారేసిన తోటి గ్రామస్థులు

**సత్తుపల్లి అక్టోబరు17 (విజయం న్యూస్):** సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని కొమరం భీమ్ కాలానికి చెందిన ఊకే దివ్య అనే మహిళ కుటుంబాన్ని ఆ గ్రామానికి చెందిన గిరిజన సొసైటీ సంఘం సభ్యులు కులం నుంచి వెలివేశారు అన్న సమాచారం ప్రసార మాధ్యమాలలో వస్తున్న సంగతి విదితమే.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గత 70 ఏళ్ల క్రితం ప్రభుత్వం గిరిజను లకు150 ఏకరాలు భూమిని సాగు చేసుకోవ డానికి గిరిజన సొసైటీగా ఏర్పాటుచేసి 25 మంది గిరిజనులకు



కేటాయించారు అని అయితే ఈ సొసైటీలో ఇప్పటి వరకు 47 మంది సభ్యులు ఉన్నారు. నా తాత సున్నం శేశప్ప,నా తండ్రి సున్నం సత్యనారాయణ లకు ప్రభుత్వం నుంచి గిరిజన సొసైటీలో సాగు చేసుకునేందుకు భూమి ఉంది,నాతాత నుంచి కానీ,తండ్రి నుంచి కాని వారసులుగా మగవాళ్ళు లేకపోవడంతో కూతురైన నాకు వారసురాలిగా భూమి కోసం పోరాటం చేశానని ఈ విషయంలో సొసైటీ సభ్యులు తనను వారసురాలు కాదని ఇబ్బందులు గురి చేశారని, తన కుటుంబంపై దాడి చేశారని,ఈ సొసైటీ సభ్యులుకు,తన కుటుంబానికి 2018 నుంచి వివాదం జరుగుతుందని,తనకు న్యాయం చేయాలని వేడుకుకుంది.గత ఐదు రోజులుగా తమ కుటుంబంతో ఎవ్వరూ మాట్లాడవద్దని, కిరాణా సరుకులు ఇచ్చినా, ఎవ్వరైనా తమ ఇంటికి వచ్చిన 20 వేలు ఫైన్ వేస్తామని గ్రామస్థులను బెదిరించారని బాధితురాలు ఆరోపించారు. నాకు న్యాయం చేయకపోగా కులంతర వివాహం చేసుకున్న కారణంగా నాకుటుంబాన్ని కులం నుంచి వెలివేశారని తెలిపారు.గ్రామస్థులను వివరణ కోరగా..!మా కాలనీ వాసులపై వస్తున్న ప్రచారం అవాస్తవని..ఒక మహిళ చేసిన నిరాధారమైన ఆరోపణలకి మా కాలనీలో ఉన్న 50 కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని,ఆమెది



కులంతరం వివహంకాదు మా కులమే.ఆ కుటుంబం నిజంగానే ఆర్థిక, అనారోగ్య కారణాలతో ఉన్నదని అన్నారు.ఆ కుటుంబ సమస్య మా కాలనీ వాసులతో పంచుకుంటే మేము మా చేతనైన సహాయం చేస్తామని కానీ మమ్మల్ని ఎవరిని ఆ ఇంటికి రానిచ్చే పరిస్థితి కానీ,ఆమె ఎవరితో మాట్లాడ దని అన్నారు.వాస్తవాలు తెలియకుండా పేపర్లలో టీవీలలో రాయొద్దని వేడుకున్నారు. మా కాలనీలో ఎలాంటి పంచాయతీలు జరగడం లేదు,పెద్దలుగా ఎవరు పెత్తనం చేయట్లేదు ఏదైన అన్యాయం జరిగితే స్టేషన్లలో గాని స్థానిక అధికారులను కలిసి న్యాయం కొరాతామని అన్నారు. మాకు ఏ సమస్య వచ్చిన అధికారులే మాకు న్యాయం చేస్తారు మా కాలనీ మీద ఆరోపణ చేస్తున్న ఆ కుటుంబంకి ఇబ్బంది వస్టే చట్ట ప్రకారం పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇస్తే వాళ్లే న్యాయం చేస్తారు లేదా మాతో పంచుకున్న మేమే మాకు తోచిన సహకారం అందిస్తామని అన్నారు.

# భా.జ.పా. ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**అశ్వాపురం అక్టోబర్ 17 (విజయం న్యూస్):** భారత జనతా పార్టీ అశ్వాపురం మండల శాఖ ఆధ్వర్యంలో మొండికుంటలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ఐకార్( అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్




మేనేజ్మెంట్ కమిటీ) మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న 12 కోట్ల మంది రైతులకు ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12వ విడతగా 2000 రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశారని అదేవిధంగా అంతర్జాతీయంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ భారతదేశంలోని రైతులు ఇబ్బంది పడకుండా ఉండటం కోసం సబ్సిడీలపై యూరియా, డిఎపి ,తదితర ఫెర్టిలైజర్స్, ను అందిస్తున్నారని మరియు ఆహార ధాన్యాలైన వరి, కందులు, పెసలు, మినుములు, నువ్వులు, వేరుశనగ, మొక్కజొన్న, పత్తి ,తదితర వ్యవసాయ పంటలకు మద్దతు ధర పెంచారని అందుకుగాను ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ పక్షాన రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా 2014 నుండి బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు ప్రతి ఆర్థిక సంవత్సరం వ్యవసాయ పంటలకు మద్దతు ధర పెంచుతూ రైతుల శ్రేయస్సు కోరుతూ అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు అతివృష్టి ,అనావృష్టి, వల్ల పంట నష్టం జరగకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఇకనైనా ఈ ప్రభుత్వం ఈ యొక్క పథకాన్ని అమలు చేయాలని అదేవిధంగా పంటలకు మద్దతు ధర పెంచి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సురకంటి లింగారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు, మండల నాయకులు పాటి వెంకటరెడ్డి, జాలే రవీందర్ రెడ్డి ,మాదిరెడ్డి వెంకటరెడ్డి, పసునూరి సురేష్ ,బలబద్ర రామకృష్ణ, కమటం రంగన్న, సోమ వెంకటరెడ్డి ,కొండ బత్తుల మార్కం డేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, అక్టోబర్ 17(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మల్లెల మడుగు గ్రామపంచాయతీ గ్రామంలో మరియు సారపాక పంచాయతీ భాస్కర్ నగర్ పరిధిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు సోమవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న పోడు భూముల సర్వే విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎఫ్ఆర్సి కమిటీ వారి సహాయ సహకారాలు అందించడంతో పోడు భూముల సర్వేలో పాల్గొన్న బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత.ఈ



సందర్భంగా బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత మాట్లాడుతూ పోడు భూములు సాగు చేసుకుంటున్న ప్రతి ఒక్కరికి పోడు పట్టాలు అందుతాయని అన్నారు, పోడు సాగుదారులకు హక్కు కలుగు తుంది అన్నారు, అర్హులైన పోడు సాగుదారులకు పట్టాలు మంజూరు చేస్తారని పట్టాలు వచ్చిన రైతులకు రైతుబంధు పథకం అమలు చేయడం జరుగుతుంది అన్నారు, పోడు భూముల సమస్య పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారని పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అనేకసార్లు సమస్యను సీఎంకి వివరించడం జరిగిందన్నారు, దీంతో సీఎం కేసీఆర్ నిర్ణయం ప్రకారం పోడు సర్వే జరుగుతున్నదన్నారు త్వరలోనే సర్వే పూర్తి అవుతుందని పోడు సాగుదారులు ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పొడి ముత్యాలమ్మ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం సర్పంచ్ భూక్య శ్రావణి, ఉప సర్పంచ్ యడమ కంటి ఝాన్సీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పొడియం నరేందర్ ఎఫ్ఆర్సి కమిటీ సభ్యులు, అడవి శాఖ అధికారులు, గ్రామ పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**ఏన్కూరు, అక్టోబర్ 17(విజయం న్యూస్):** మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఏన్కూరులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




చేశారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద రైతులకు 2వేల రూపాయల చొప్పున 12వ విడతలో 16 వేల కోట్లు రూపాయల రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం చేశారు. పలువురు రైతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్, రెంటపల్లి నారాయణ, వజనేపల్లి దర్గయ్య, సిహెచ్ సత్యనారాయణ, బ్యాంక్ మేనేజర్ జాన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వాములు పూజలు

**ఏన్కూరు, అక్టోబర్ 17(విజయం న్యూస్):** మండలంలోని పలు గ్రామాల్లో అయ్యప్ప స్వాముల పూజలు ఘనంగా జరుగుతున్నాయి. టిఎల్ పేట, ఏన్కూరు, గార్లఒడ్డు, బిఆర్ పురం, రేపల్లెవాడ, నాచారం, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లో ఇప్పటి వరకు సుమారు 400 మంది అయ్యప్పలు మాలలు ధరించి పూజలు చేస్తున్నారు.



టి యల్ పేట గ్రామంలో 60 మంది వరకు అయ్యప్ప మాలలు ధరించారు. వీరంతా గురుస్వామి బండారు కేశవరావు స్వామి ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం టిఎల్ పేట దేవాలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్నారు. 41 రోజులపాటు కఠిన నిబంధనలతో దీక్షలు చేసిన అనంతరం శబరిమలై వెళ్తారు. ప్రస్తుతం వీరంతా మండల దీక్ష తీసుకున్నారు. ఆ తర్వాత అయ్యప్ప మాలలు ధరించేవారు మకర జ్యోతి దర్శనానికి వెళతారు. ప్రస్తుతం అయ్యప్ప స్వాముల పూజలతో గ్రామాల్లో సందడి నెలకొన్నది.

# రాష్ట్ర మెకానిక్ యూనియన్ ఉపాధ్యక్షుడిగా షేక్ మస్తాన్

**తల్లాడ అక్టోబర్ 17 విజయం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర మెకానిక్ యూనియన్ ఉపాధ్యక్షుడిగా షేక్ మస్తాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తడిసిన వెంకట్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర మెకానిక్ యూనియన్ మహాసభ సిద్దిపేటలో జరిగింది. ఈ మహాసభలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలంకు చెందిన షేక్ మస్తాన్ ను తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం షేక్ మస్తాన్ మాట్లాడుతూ మెకానికుల జీవితాలు చాలా దుర్భర స్థితిలో ఉన్నాయన్నారు ఇప్పుడు వచ్చినటువంటి బిఎస్6 టెక్నాలజీ కనుగుణంగా మెకానిక్ సోదరులకు ప్రభుత్వమే ఆటోమొబైల్ రంగం యాజమాన్యంతో మాట్లాడి బిఎస్6 ట్రైనింగ్ లు ఇచ్చి వారికి అవగాహన కల్పించాలి అంతేకాకుండా ప్రతి మండల కేంద్రంలో మెకానికుల కోసం కమ్యూనిటీ హాలును ఏర్పాటు



చేయాలని అర్హులైన ప్రతి మెకానిక్ డబల్ బెడ్ రూమ్ ఇల్లును మెకానికులు దుమ్ము దులి ఆయిల్ మధ్య పని చేస్తూ అనేక వ్యాధులతో బాధపడుతున్నారు ప్రతి మెకానిక్ సోదరుడికి ప్రభుత్వమే హెల్త్ కార్డు ఇప్పించి కార్పొరేట్ హాస్పిటల్లో కూడా వైద్యం చేయించుకునేలా ఏర్పాటు చేయాలి ప్రతి మెకానిక్ కార్మికుని అసంఘటిత కార్మికుడిగా గుర్తించి భవన నిర్మాణ కార్మికులకు ఎలా అయితే భీమా ఇస్తున్నారు అలానే ప్రతి మెకానిక్ సోదరుడికి ప్రభుత్వమే భీమా కల్పించాలని కోరారు మెకానికుల ద్వారా ఆటోమొబైల్ రంగానికి పన్ను ద్వారా కొన్ని వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందన్నారు కానీ మెకానికల్ పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు మెకానికుల శ్రేయస్సు కోసం మెకానికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



## పోడు భూముల సర్వే
# పారదర్శకంగా నిర్వహించాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ

**అశ్వాపురం, అక్టోబర్ 17(విజయం న్యూస్):** మండలంలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో జరుగుతున్న పోడు భూముల సర్వే తీరును బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ సోమవారం సర్వే జరుగుచున్న పోడు భూముల వద్దకు వెళ్లి పరిశీలించారు. కొందరు పోడు సాగుదారులకు క్లయిమ్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయలేని సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు సాగుదారులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఈ రాష్ట్ర ప్రజల అదృష్టంగా భావిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా రన్నారు. కార్యక్రమంలో ఎఫ్ ఆర్ సి కమిటీ చైర్మన్ గుంపెన శ్రీను, పంచాయతీ కార్యదర్శి బిందు, ఎఫ్ ఆర్ సి కమిటీ సభ్యులు మానాది మల్లయ్య, సర్వేయర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు మామిడి శ్రీను, రైతులు మానాది సైదులు, గుమస్తా ఎడెల్లి శ్రీను, స్థానిక పోడు సాగుదారులు పాల్గొన్నారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

**మణుగూరు రూరల్ అక్టోబర్ 17 (విజయం న్యూస్):** ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం లోని మహేంద్ర షో రూమ్ నందు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వట్టం రాంబాబు మహేంద్ర స్కార్పియో



నూతన వాహనాన్ని సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ని శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చాలు అందజేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఛలో.. జూలూరుపాడు

**సత్తుపల్లి అక్టోబరు 17 (విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు మంగళవారం ది. 18. 10. 2022 నాడు ఉదయం 11:00 ల నుండి 3:00 ల వరకు నిరాహార దీక్ష చేస్తున్న భారతీయ సర్వ సమాజ్ మహాసంగ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి సామెల్ కు మద్దతుగా వేలాది మంది కార్యకర్తలు,అభిమానులు తరలి రావలసింది గా భారతీయ సర్వ సమాజ్ మహాసంగ్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ ఒక ప్రగటనలో కోరారు.దీక్ష అనంతరం ఎమ్మార్వోకి ప్రజా సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.



# వైద్యం ఎప్పటికందెను సింగరేణి కాంటాక్ట్ కార్మికులు

- ఏరియా ఓబి వర్కర్లకు మెడికల్ అటెండెన్స్ బుక్స్ అందజేయాలి
- కాంట్రాక్ట్ కార్మికుల పెరిగిన వేతనాల బకాయిలు చెల్లించాలి,
- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం ఎండీ రజాక్ పాషా గారికి వినతి పత్రం అందజేత



**మణుగూరు అక్టోబర్ 17 (విజయం న్యూస్):** ఏరియాలో పనిచేస్తున్న ఓబి వర్కర్లకు మెడికల్ అటెండెన్స్ బుక్కులు అందజేయాలని సెంట్రల్ జీవో ప్రకారం పెరిగిన వేతనాలు మరియు పాత బకాయిలు చెల్లించాలని కోరుతూ ఏరియా ఇంచార్జ్ ఎస్ ఓ టు జి ఎం రజాక్ పాషా కి సోమవారం సాయంత్రం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి-2 లో విపిఆర్ సబ్ కాంట్రాక్టర్ , ఓసి ఫోర్ లో దుర్గా ఇన్ ఫ్రా మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్, మణుగూరు ఓసి లో మహాలక్ష్మి ఇన్ ఫ్రా ఈ మూడు కంపెనీలలో సుమారు 1600 మంది ఓ బి వర్కర్లుగా ఇందులో స్థానికులు 900 మంది మరియు స్థానికేతర్లు 700 మంది వరకు పనిచేస్తున్నారనీ ఇటీవల డి ఎల్ సి సమక్షంలో న సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులతో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందం ప్రకారం సింగరేణి కాంటాక్ట్ కార్మికులతో పాటు ఓబి వర్కర్లకు కూడా కాంటాక్ట్ కార్మికుడు అతని కుటుంబ సభ్యులకు కూడా సింగరేణి వైద్యశాల పరిధిలో ఉచిత వైద్యం అందజేస్తామని హామీ ఇచ్చారనీ దీనిపై ఒక కమిటీని వేసి సమస్యను పరిష్కరిస్తామని కూడా ఒప్పందం చేయటం జరిగింది. అట్టి ఒప్పందాన్ని అమలు చేసేలోగా ఓ బి వర్కర్స్ కి వైద్య పాస్ పుస్తకం లేని పరిస్థితిలో దయచేసి ఈ మూడు కంపెనీలలో పని చేస్తున్న వర్కర్లకు మెడికల్ అటెండెన్స్ బుక్కులు ఇప్పించవలసిందిగా కోరుతున్నామన్నారు

అదేవిధంగా ఏరియా కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించవలసిన ఏరియర్స్ కూడా సత్వరమే ఇప్పించవలసిందిగా కోరారు, ఓబీ వర్కర్లకు ఏరియా అన్ని విభాల కాంట్రాక్ట్ కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చూడాలని కోరారు, ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు ఏ మంగీలాల్ , రాము కే రవి, గురుమూర్తి, శివ రామకృష్ణ ,వెంకటనారాయణ, జి నాగేశ్వరరావు, కె వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాత మన రేగా కాంతారావు

- "రేగా భరోసా" కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ



**భద్రాద్రి కొత్తగూడెం -అశ్వాపురం(విజయం న్యూస్):** పినపాక నియోజకవర్గ ప్రధాత ప్రియతమ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విప్ & BRS పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు మరియు పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు కోడి అమరేందర్ మరియు వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్ సూచనల మేరకు మండల యూత్ అధ్యక్షులు గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని అనుషక్తినగర్ గ్రామంలో రేగా భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ప్రజలకు గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు నియోజకవర్గ వ్యాప్తంగా గౌరవ శాసన సభ్యులు రేగా కాంతారావు చేస్తున్న అభివృద్ధి పనులను వివరిస్తూ గతంలో ఎన్నడు లేని విధంగా అద్భుతమైన పథకాలు కెసిఆర్ ప్రవేశ పెడుతున్నారని దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందంచలో ఉందని మరియు పినపాక నియోజకవర్గం పై రేగా కాంతారావు ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పథంలో నడుస్తుందని గ్రామ ప్రజలకు యువకులకు గద్దల రామకృష్ణ తెలియజేసారు.. అదే విధంగా అనుషక్తి నగర్ గ్రామ ప్రజలు, యువకులు స్మశాన వాటిక రోడ్డు సమస్య మరియు గ్రామం లోని రోడ్డు సమస్యను గద్దల రామకృష్ణ కు వినతి పత్రం అందజేశారు. మండలం లోని ముఖ్య నాయకుల సహకారంతో రేగా కాంతారావు దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యను పరిష్కరిస్థామని వారికి తెలియజేసారు. రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఇలాంటి ఎన్నెన్నో మంచి కార్యక్రమాలు చేయడానికి రేగ యూత్ ఉన్నాము అని రామకృష్ణ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యువజన మండల ప్రచార కార్యదర్శి జూపెల్లి కిరణ్, నాయకులు రాసాల రమేష్, అజయ్ ,కన్నెబోయినా వెంకటేశ్వర్లు నాయక్ ,పోడు బాధావత్ రమేష్ ,మంద రాంబాబు ,మడిపల్లి రమేష్ ,ఇసంపల్లి సురేష్ కరకపల్లి డేవిడ్, గద్దల బాలకృష్ణ ,గద్దల శ్రీనివాసరావు ,అనుషక్తి నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు నంద్రు సురేష్ ,మడిపల్లి ప్రశాంత్ ,కొమ్ము అశోక్ ,నంద్రు జానకి రమేష్, సతీష్ ,కొమ్ము అశోక్, గద్దల రాజశేఖర్, కండె ఫణి ,భాను ప్రసాద్ ,శ్యామ్ ,ఇశ్వర్ ,నాగేశ్వరావు ,మల్లెపు సంపత్రా, రాజేష్ ,చరణ్ తేజ, నరేష్, రాజు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి చైర్మన్‌గా, ధర్మకర్తలుగా
# ఆదివాసులనే నియమించాలి

**బూర్గంపహాడ్, అక్టోబర్ 17(విజయం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవపూరం మరియు జగన్నాధపురం పరిధిలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయం 5th షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందువలన ఆదివాసులకు చైర్మన్ పదవులు, ధర్మకర్తల కమిటీ సభ్యులుగా నియమించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గౌరవ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న శ్రీ సమ్మక్క సారక్క ఆలయంలో మరియు శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయంలో కూడా ఆదివాసులే ప్రధాన పూజారులుగా ఉండి కమిటీ సభ్యులుగా ఆదివాసులే నియమించబడి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు, కావున చట్టపకారం పిఈఎస్ఏ యాక్ట్ ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల్లో ఉన్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో చైర్మన్ పదవువి మరియు కమిటీ సభ్యులుగా ఆదివాసీలను నియమించాలని తక్షణమే డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం జరిగింది అలానే గౌరవ ప్రభుత్వ విప్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుని, స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుని కూడా కలిసి వినతిపత్రం ఇస్తామని



తెలియపరచడం జరిగింది, అవసరమైతే కోర్టుకెళ్దాం అని చెప్పేసి హెచ్చరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో జిఎస్ఎస్ రాష్ట్ర నాయ కులు బాడిశ బిక్షం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు ఆరెం ప్రశాంత్, టౌన్ అధ్యక్షులు రమేష్, డివిజన్ అధ్యక్షులు రూరల్ అధ్యక్షులు శెట్టిపల్లి దొర,శివ తదితరులు పాల్గొన్నారు.